# మార్కెట్‌లోకి పారీవేర్ ఆర్ట్ కలెక్షన్లు

కేకే నగర్, జూన్ 9: భారతదేశంలో పట్టణ జీవనశైలి క్రమక్రమంగా ఆధునికత సంతరించుకుం టున్న నేపథ్యంలో ఇంటిలోని ప్రతి ప్రదేశం అందంగా కనిపించాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఆ క్రమం లోనే బాత్‌రూమ్‌లకు కొత్త సొబగులద్దేలా పారీవేర్ కొత్త ఆర్ట్ కలెక్షన్ మార్కెట్లోకి ప్రవేశపెట్టినట్లు రోకా బాత్‌రూమ్ ప్రొడక్ట్స్ మేనేజింగ్ డైరెక్టర్ కేఈ రంగ నాథన్ తెలిపారు. నుంగంబాక్కంలోని రోకా షోరూమ్ లో అందుబాటులో ఉన్న కొత్త కలెక్షన్ల గురించి ఆయన మాట్లాడుతూ, పారీవేర్ ఉత్పత్తులతో బాత్ రూమ్‌లను ఆర్ట్ గ్యాలరీలుగా మార్చవచ్చని, ఎల్లప్పు డూ ఫ్యాషన్ నినాదంతో పారీవేర్ అందమైన, సొగసైన ఉత్పత్తులను రూపొందిస్తోందని చెప్పారు. పాన్ ఇండియా ఉత్పత్తులుగా త్వరలోనే ఇవే కలెక్షన్స్‌లో బేసిన్లు, ఫాసెట్లను కూడా అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. పారీవేర్ ఆర్ట్ కలెక్షన్ తమిళనాడు వ్యాప్తంగా ఉన్న అన్ని పారీవేర్ అవుట్‌లెట్లలో లభిస్తాయని రంగనాథన్ చెప్పారు.




ఆంధ్రజ్యోతి Mon, 10 June 2019
https://epaper.andhrajyothy.com/c/40223652